మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# వారాబంది పద్ధతిలో...

# సాగునీటికై ప్రణాళికలు..!



### సాగునీటి సలహాబోర్డు (ఐఏబి)లో తీర్మాణం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

యాసంగి (రబి) సీజన్‌లో మార్చి 31వ తేదీ వరకు సాగునీరు ఇచ్చేందుకు సాగునీటి సలహా బోర్డు (ఐఏబి)లో తీర్మాణం చెందినట్లు రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం పాలెం వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఐఏబి సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాలకు సంబంధించిన ఐఏబి సమావేశం మాత్రమే ఇక్కడ ఈరోజు నిర్వహించడం జరుగుతుందని, మహబూబ్‌న గర్, నారాయణపేట జిల్లాలకు తర్వాత వేరుగా నిర్వహించండం జరుగుతుందన్నారు. ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే డా. అబ్రహాం, ఎమ్మెల్సీ సురభివాణిదేవి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, వనపర్తి కలెక్టర్ షేక్‌యాస్మిన్‌భాష, జడ్పీ ఛైర్మన్లు శాంతకుమారి, గద్వాల నుండి సరిత, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈఐఏబి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రియదర్శిని జూరాల ద్వారా 34,900 ఎకరాలకు సాగునీరు వారాబంది పద్దతిలో ఇచ్చేందుకు ప్రణాళికలు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఎడమ కెనాల్ ద్వారా 19400ల ఎకరాలు, కుడికాల్వ ద్వారా 15500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ఇవ్వనున్నారు. కెఎల్‌ఐ కింద 2.64 లక్షల ఎకరాల ఆరుతడి పంటలకు మార్చి 31 వరకు సాగునీరు ఇవ్వనున్నారు. ఇందుకు యాసంగిలో ఆరుతడి పంటలే సాగు చేయాలని, నూనె, పప్పుగింజల సాగువైపు రైతులను ప్రోత్సహించే విధంగా వ్యవసాయ అధికారులు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. మార్చి 31 వరకు వారాబంది ప్రకారం నాలుగు రోజులు విడుదల 3 రోజులు నిలుపుదల పద్ధతిలో సాగునీరు ఇవ్వడం జరుగుతుందన్నారు. భీమా 27వ ప్యాకేజ్‌కు మాత్రం 10 రోజులకు ఒకసారి మార్చి 31 వరకు నీరు ఇవ్వాలని తీర్మాణం చేశారు.

**వనపర్తి ప్రతినిధి, డిసెంబరు 24 ప్రభాతవార్త :** పాలమూరులో ఏటా పెరుగుతున్న వర్షపాతం భారీగా పెరుగుతున్న భూగర్భ జలాలు ఉమ్మడి పాలమూరులో గతంలో మొదట ఆర్డీఎస్, ఆ తర్వాత జూరాల ప్రాజెక్టు మాత్రమే ఉండేవి. ఇవి కాక తెలంగాణ వచ్చే నాటికి కెఎల్‌ఐ కింద కేవలం 12 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందేది. తెలంగాణ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతో ప్రాజెక్టుల వద్దనే నిద్రలు చేసి, దాదాపు 70సార్లు సందర్శించి జొన్నలబొగుడ నుంచి తర్వాత ఉన్న కెఎల్‌ఐ పనులు, పెండింగ్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేశాం. కేవలం 4.5 లక్షల ఎకరాలు మాత్రమే అనుకున్న కెఎల్‌ఐ కింద 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. సాగునీటి పారుదలకు అత్యంత అనుకూల ప్రాంతం తెలంగాణ. కాకతీయ రెడ్డి రాజులు, విష్ణు కుండినులు నిర్మించిన చెరువులు, కుంటల మూలంగా ఎక్కువ ఎకరాలకు సాగునీరు నిల్వ చేసుకుని అందించగలు




మాట్లాడుతున్న కలెక్టర్,సమావేశంలో పాల్గొన్న అధికారులు

గుతున్నాం. ప్రజాప్రతినిధులుగా మేము చేసిన సూచనలు, ఆదేశాలు ప్రజలు గొంతుకగా అధికారులు భావించాలన్నారు. వానాకాలంలో 11 లక్షల ఎకరాలలో పాలమూరులో వరి పంట సాగయ్యిందని, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి, సాగునీటి రాక, మారిన పరిస్థితుల మూలంగా ఏటేటా పాలమూరు జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదవుతున్నదన్నారు. ఉమ్మడి జిల్లాలో అత్యంత ఎక్కుగా 2.75 లక్షల ఎకరాల సాగుకు యోగ్యమైన భూమి ఉన్న నియోజకవర్గం అలంపూర్. కాకపోతే అన్ని ఎకరాలకు సాగునీరు అందడం లేదు. తుమిళ్లకింద కాలువ పనులతో పాటు, దాని కింద ప్రతిపాదించిన మూడు రిజర్వాయర్లను చేపట్టాల్సిన ఆవశ్యకత ఉంది. ఎత్తిపోతల పథకాల కింద నిర్దేశించిన ఆయకట్టుకు అవసరమైన నీటిని నిల్వ చేసేందుకు సరిపడా రిజర్వాయర్లు లేవు. కెఎల్‌ఐ కింద 40 టీఎంసిల కేటాయింపు ఉంటే నాలుగు టీఎంసిలకు సరిపడా రిజర్వాయర్లు లేవన్నారు.

అందుకే ఆన్‌లైన్ రిజర్వాయర్ల నిర్మాణం ప్రతిపాదన ముఖ్య మంత్రి కెసిఆర్ పరిశీలనలో ఉందన్నారు. నీళ్లు నిల్వ చేసు కునే పరిస్థితి లేకుంటే కృష్ణానదికి ఎంత వరద వచ్చినా సాగునీటి ఇబ్బందులు తప్పవన్నారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ పనులపై శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని, సంక్రాంతి పండగలోపు ఈ సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారంలో వారం సహకారం తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.పనులు చేయని ఏజెన్సీలను 60సి కింద తప్పించి కొత్తవారికి వెంటనే భూములు అప్పజెప్పాలని సూచించారు. ఖాళీగా ఉన్న చెరువులు, కుంటలను సమయానుసారంగా పూర్తిస్థాయిలో నింపాలని తెలియజేశారు. ఎత్తిపోతల పథకాల మోటార్లను సాగునీటి శాఖ అధికారులు సమన్వయంతో నడపాలి. కాల్వల కింద ఉన్న చిన్నచిన్న పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు సీఈ పరిధిలో ఉన్న నిధులను వినియో గించుకోవాలని సూచించారు. కలెక్టర్లు తమ పరిధిలో ఆర్అండ్ఆర్, భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కెఎల్‌ఐ పరిధిలో 29,30 ప్యాకేజీల కింద పెండింగ్ పనులు గుర్తించి పరిష్కారాలు సూచించాలి. ఎన్ఆర్ఈజిఎస్ కింద డిస్ట్రిబ్యూటరీ కాల్వలలో పూడికతీతపై యాసంగి పంటకాలం పూర్తికాకముందే ప్రతిపానదలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాల్వల మీద వంతెలన విషయంలో వివక్ష చూపారని, ఆంధ్రలో కిలోమీటరుకు ఒక వంతెన ఏర్పాటు చేస్తే తెలంగాణలో మూడు కిలోమీటర్లకు ఒక వంతెన ప్రతిపాదించారన్నారు. ఇప్పుడు అవసరమైన అన్ని చోట్లా వంతెనలు నిర్మించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అలంపూర్ పరిధిలోని లిఫ్టుల ప్రతిపాదనలు వెంటనే పంపించాలి. ఈ సమావేశంలో పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రైతాంగం వ్యవసాయం మీద మక్కువ పెంచుకుంటున్నదన్నారు. దీనికి కారణం ముఖ్యమంత్రి కెసిఆర్ అని తెలిపారు. నీటి లభ్యతను గమనించి రైతులు పంటలు సాగు చేయాలని ఇందుకు ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటుచేసి రైతులను ఈ విషయంలో చైతన్యం చేస్తామని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లడుతూ సాగునీటి సరఫరా విషయంలో అధికారులు రైతులలో అయోమయం లేకుండా చేయాలని సూచించారు. కెఎల్‌ఐ కింద గుడిపల్లి గట్టునుండి 84వ కి.మీ.వరకు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధలో సమస్యలున్నాయని, స్ట్రక్చర్లు, వంతెనలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు

-మిగతా2లో..

## వెంకటేశ్వరస్వామికి 130 తులాల బంగారు వితరణ



**కెటిదొడ్డి, డిసెంబరు 24 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వైకుంఠ ఏకాదశి సందర్భంగా కెటిదొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామంలో వచ్చేనెల 2వతేదీన శ్రీశ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి సన్నిధిలో స్వామివారికి 130 తులాలబంగారు శంఖం, చక్ర కిరీటం వితరణ చేయబడుతుంది. కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని ఆలయ కమిటీ దాతలు ఆహ్వానించారు.

## ఎమ్మెల్యే మర్రి ఉర్సె షరీఫ్ కరపత్రాల ఆవిష్కరణ



**బిజినేపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త :** శ్రీ హజ్రత్ ఖాజా (సయ్యద్) ముహమ్మద్ రుసుం అలిషా చిష్తి మీర్జాయి జలందరి అమీరి ॥రహ॥, 20వ వార్షిక ఫాతిహా రాబియాబీ సాహెబాల 4వ ఉర్సె షరీఫ్ కరపత్రాలను శనివారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు. మండలంలోని వట్టెం గ్రామంలోని సజ్జద నషీన్ దర్గాలో జనవరి 11న గంధోత్సవం, 12న దీపారాధన, 13న ఖత్మ ఖురాణ్ అనగా ఖురాన్ పఠనం నిర్వహించనున్నట్లు ట్రస్టు సభ్యుడు ముహ్మద్ రుసుం అలిషా చిష్తి మీర్జాయి పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో సకాలంలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి తీర్థ ప్రసాదాలు గైకొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఏర్పాట్లు పూర్తి ..!



**నేడు గురుకుంటకు సీఎం కేసీఆర్ హెలీప్యాడ్‌ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ అధికారులు, సిబ్బందితో సమావేశం**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** నవాబుపేట మండలం గురుకుంటకు ఆదివారం సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మహబూబ్‌నగర్ కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ వెంకటేశ్వర్లు హెలీప్యాడ్ పరిశీలించారు. గ్రామానికి 1.8కిలోమీటర్ దూరంలో హెలీప్యాడ్ ఏర్పాటు చేయగా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి సిబ్బందిని అభినందించారు. హెలీప్యాండ్,వీఐపీ పార్కింగ్ తదితర ఏర్పాట్లపై భూత్పూర్ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి వివరించారు. అనంతరం ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు మన్నె జీవన్‌రెడ్డితో సమాశమయ్యారు. సీఎం ఏర్పాట్లపై ఆరా తీశారు. సేఫ్ రూమ్‌ను పరిశీలించారు. కుటుంబ సభ్యులు ముఖ్యమైన వాళ్లను మాత్రమే లోపలికి అనుమతించాలని తమకు సహకరించాలనని కోరారు. అనంతరం ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సీఎం సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లు అన్ని పక్కాగా ఉండాలని సూచించారు. ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.

**గురుకుంటపై నిఘా..**

మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు, టీటీడీ బోర్డు మెంబర్ మన్నె జీవన్ రెడ్డి తండ్రి మన్నె వెంకట్రాంరెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈమేరకు మన్నె కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు సీఎం రానున్న నేపథ్యంలో గురకుంటపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఊరంతా పరిశుభ్రం చేశారు. రోడ్లకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు. రోడ్ల విస్తరణ పనులు చేపట్టారు. హెలీప్యాడ్ నుంచి మన్నె వెంకట్రాంరెడ్డి ఇంటి వరకు రోడ్డుకు ఇరువైపులా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఈమేరకు రెవెన్యూ,ఆర్అండ్‌బీ అధికారులు, ఏఎస్పీ అందె రాములు, డీఎస్పీలు మహేశ్, లక్ష్మన్, మధు, దీపక్ చంద్రా, శ్రీనివాస్, వెంకట్రాంరెడ్డి, సీఐ రాజేశ్వర్‌గౌడ్, తాసిల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీలత, ఎంపీ పీఏ రవీందర్‌రెడ్డి, మన్నె జీవన్ రెడ్డి అభిమానం యువజన సంఘాల సభ్యులు ఏర్పాట్లను పరిశీలించారు.

## రైతులు ఉద్యానవన పంటల సాగుపై దృష్టి సారించాలి..

**చిన్నమందడి రైతు శ్రీకాంత్ రెడ్డి పొలంలో విరగ్గాసిన సీతాఫలాలు..**

**సబ్సిడీపై రైతులకు ఇస్తున్న నాణ్యమైన కూరగాయల నారును సద్వినియోగం చేసుకోవాలి..**

**నూనె గింజలు, పప్పుగింజల సాగుతో అధిక ఆదాయం..**

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి..**



శ్రీకాంత్ రెడ్డి పొలంలోని సీతాఫలాలను పరిశీలిస్తున్న మంత్రి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్24 ప్రభాతవార్త:** రైతులు ఉద్యానవన పంటల సాగుపై దృష్టి సారించి అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. పెద్దమండడి మండలం చిన్నమందడి గ్రామంలో పదవి విరమణ పొందిన ఉద్యోగి శ్రీకాంత్ రెడ్డి తన 4ఎకరాల వ్యవసాయ పొలంలో సీతాఫలం తోటను సాగు చేసి అధిక దిగుబడులు సాధించడం పై మంత్రి ఆయనను అభినందించారు. శనివారం శ్రీకాంత్ రెడ్డి తోటలో కాసిన సీతాఫలాలను మంత్రికి శ్రీకాంత్ రెడ్డి మంత్రి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ ఉన్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లాభసాటి వ్యవసాయం పై రైతులు దృష్టి సారించాలని, సాంప్రదాయ సాగు నుండి రైతాంగం బయటికి రావాలని నూనె గింజలు, పప్పు గింజలు, ఉద్యానవన పంటల సాగుతో రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు. మార్కెట్ లో ఉన్న డిమాండ్ కు అనుగుణంగా పంటల సాగును ఎంచుకోవాలని సూచించారు. ఉద్యానశాఖ ద్వారా సబ్సిడీ పై ఇచ్చే నాణ్యమైన కూరగాయల నారును రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారుల సలహాలు తప్పనిసరిగా స్వీకరించాలని ప్రతి 5వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని ప్రభుత్వం నియమించిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే జిల్లాలో మంత్రి ప్రోత్సహంతో 200మంది రైతులు కూరగాయల సాగు వైపు దృష్టి సారించారు. కార్యక్రమంలో పెద్దగూడెం మాజీ ఎంపీటీసీ మాణిక్యం, ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యతనిచ్చిన నాయకుడు కెసిఆర్

### ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలు నిలబెట్టుకున్న ఎమ్మెల్యే



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

**ధరూర్,డిసెంబరు24ప్రభాతవార్త:** ధరూర్ మండల పరిధిలో గ్రామాలలో నీలహళ్ల, అల్లపాడు, కోతులగిద్ద, కొత్తపాలెం 1 కోటి 20 లక్షల వ్యయంతో బిసి, ఎస్సీ, మైనార్టీ కమ్యూనిటీ హాల్ పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే గద్వాల నియోజకవర్గంలో ధరూర్ మండల పరిధిలోని నీలహళ్ల,అల్లపాడు,కోతులగిద్ద,కొత్తపాలెం గ్రామంలో బిసి, ఎస్సీ, 1 కోటి 20 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకు సర్పంచ్‌లు, తెరాస నాయకులు పుష్పగుచ్ఛం నోట్‌పుస్తకాలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా బిసి, ఎస్సీ,కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేసి ప్రజలను ప్రారంభించడం జరిగింది. అల్లపాడు గ్రామంలో చర్చి ప్రార్థన మందిరంలో క్రిస్మస్ పండగ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కొరకు అనేక పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలు లబ్ధిపొందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలు లబ్ధిపొందే విధంగా కృషి చేయడం జరుగుతుందని, అదేవిధంగా కులాలను గౌరవిస్తూ వారికి పూర్వ వైభవం వచ్చే విధంగా ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అహర్నిశలు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా సీఎం కెసిఆర్‌తో ప్రత్యేకంగా నిధులు కేటాయించుకుని ప్రతి గ్రామంలోని పేద ప్రజలు వివాహ శుభకార్యాలు జరుపుకోవడానికి కమ్యూనిటి ఫంక్షన్‌హాల్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రతిఒక్కరుకమ్యూనిటీ ఫంక్షన్‌హాల్‌లో బిసిలకు, ఎస్సీలకు,మైనార్టీలకు కేటాయించడం జరిగిందన్నారు. దేశంలో దళితులను గత ప్రభుత్వాలు ఓట్లు వేసే యంత్రాలుగా ఉపయోగించుకున్నారు. కానీ తెలంగాణరాష్ట్రంలో సీఎంకెసిఆర్ దళితులకు అన్నివర్గాలతో సమానంగా ప్రాధాన్యం కల్పించాలని, వారు కూడా ఎదగాలని దళిత బంధువులు పథకానికి శ్రీకారం చుట్టి ప్రతి దళితుల అభ్యున్నతికి కృషిచేసిన ఏకైక నాయకుడు సీఎం కెసిఆర్ అని కొనియాడారు. ప్రతిఇంటికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయి. రైతుబంధు, 24 గంటల కరెంటు, రైతుభీమా, ఇంటింటికి మంచినీళ్లు, ఆసరా పింఛన్ వంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. 40ఏళ్ల అధికారం అప్పగిస్తే ఆపద సమయంలో పారిపోయారు. ప్రజలందరు టిఆర్ఎస్ పార్టీని,నన్ను మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి నజీమున్ని సాబేగం, జడ్పీటిసిలు పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి,రాజశేఖర్, వైస్ ఎంపిపిలు సుదర్శన రెడ్డి, రామకృష్ణనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, కెటిదొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుంద, ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకట్రాం రెడ్డి, సర్పంచ్‌లు వీరన్నగౌడ్, శాంతమ్మ,రమేష్, ఎంపిటిసి సరోజమ్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్వారెడ్డి, భీంరెడ్డి, రంగస్వామి, వేణుగోపాల్‌రావు, ధర్మారావు, శేఖర్, యుగందర్‌గౌడ్,రంగన్న,ఆంజనేయులు, మండలపార్టీ యూత్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యక్షుడు జాంపల్లి భరత్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జంతువులపై భూత దయ కలిగి ఉండేలా మండల స్థాయిలో కమిటీల ఏర్పాటు..!

- ముఖ్యమైన సంతలు జరిగే ప్రాంతాలు, జంతువులు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదేశం**



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్. వెంకట్రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 24 ప్రభాతవార్త :** మూగ జీవాలను ఎవరు హింసించకుండా, క్రూరత్వాన్ని ప్రదర్శించకుండా ఉండడంలో భాగంగా అవగాహన కల్పించే నిమిత్తం జిల్లాలోని అన్ని మండలాలో తహసిల్దార్, సబ్ ఇన్స్‌పెక్టర్, పశు సంవర్ధకశాఖ అధికారులు సంతలు జరిగే ప్రదేశాలకు తప్పనిసరిగా వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదేశించారు. శనివారం నూతన కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మూగజీవాల పట్ల క్రూరత్వ నిరోధక జిల్లాస్థాయి కమిటి సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో జంతువుల పట్ల జరిగిన సంఘటనలు బాధాకరమైన విషయమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని అన్నారు. మనుషులలాగే జంతువులకు సైతం ప్రాణం ఉంటుందని, అన్ని ప్రాణులలాగే వాటిని చూడాలని, ఎవరు జంతువులను హింసించవద్దని, ఒకవేళ హింసిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జంతువులపై భూతదయ కలిగి ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పించడంలో భాగంగా మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ ఇన్స్‌పెక్టర్, పశుసంవర్ధకశాఖ అధికారులతో మండలస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కమిటీలు మండలాలు, గ్రామాలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, అదేవిధంగా జంతువుల పట్ల క్రూరత్వాన్ని నిరోధించడం, భూతదయ కలిగి ఉండేలా సాంస్కృతిక సారథి కళాకారులు, పోలీస్ కళాజాత ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైనా ఎవరైనా జంతువులపట్ల క్రూరత్వం ప్రదర్శిస్తే బాధ్యులతో పాటు, సంబంధిత ప్రాంతానికి చెందిన అధికారులను కూడా బాధ్యులను చేస్తామని ఆయన హెచ్చరించారు. కమిటి కన్వీనర్ పశు సంవర్ధకశాఖ అధికారి మధుసూదన్‌గౌడ్, కమిటి సభ్యులు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ జ్యోతి,మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, సమాచారశాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, జిల్లా మార్కెటింగ్ అధికారిణి సారిక, ఆర్టీఓ నరేష్‌కుమార్, జిల్లా విద్యాశాఖ నుండి బాలుయాదవ్, సిఐ ప్రవీణ్‌కుమార్, జిల్లా పోలీసన ఆఫీస్ డిసిఆర్‌బి నుండి వరలక్ష్మి, గోశాల నుండి ముకుందరెడ్డి తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

## అన్ని వర్గాలకు అండగా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తోంది...



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, డిసెంబర్ 24, ప్రభాతవార్త:**అన్ని వర్గాల ప్రజలకు అండగా, తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన ముందుకు సాగుతుందని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు,నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి నివాసంలో తెల్కపల్లిమండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపురం అచల్‌రెడ్డి, గడ్డంపల్లి గ్రామ వార్డు సభ్యులుతో పాటు మరో 100 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్ధన్‌రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్ధన్‌రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ముందుకు సాగుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొనసాగుతుంటే... కాళ్లలో కట్టెలు పెట్టే విధంగా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఒక పక్క కులాలమధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశ ప్రజలను గందర గోళం చేస్తున్న బీజేపీ పార్టీకి నూకలు చెల్లే దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నా రు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఈడీ అని, సీబీఐ అని విచారణ పేర్లతో బీఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. గ్రామంలో అభివృద్ధి కోసం అన్ని రకాల కృషి చేస్తానన్నారు. అదే విధంగా గ్రామంలోని సీసీ రోడ్ల నిర్మాణం కొంకు పెద్ద మొత్తంలో మంజూరు చేయిస్తానని తెలిపారు. ప్రభు త్వం ఇండ్లు లేని నిరుపేదలకు కూడా ఖాళీ స్థలం ఉన్న వారికి రూ.3లక్షలు అందజేస్తామని, గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేసే విషయంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు అధికారులతో సమన్వయమై గుర్తించాలన్నారు. తెలంగాణలో దళితబంధు పథకాన్ని అమలు చేస్తూ దళితుల ఆర్థిక పరిపుష్టతకై కృషి చేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. రెండో విడత క్రింద వచ్చే దళితబంధు యూనిట్ల విషయంలో కూడా గ్రామానికి ఎక్కువ ఇవ్వడంలో కృషి చేస్తానని తెలిపారు. పార్టీలో చేరిన వారు బక్కయ్య, రమేష్, విజయ్, కుర్మయ్య, చెన్నయ్య, వెంకటయ్య, సత్యంతో పాటు పలువురు నాయకులు పార్టీలో చేరారు.

వార్త విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకర్లు కావలెను.
విలేకరులు కావాల్సిన ప్రాంతాలు
వనపర్తి జిల్లా : పాన్‌గల్,రేవల్లి, గోపాల్‌పేట | వీపనగండ్ల,చిన్నంబావి, కొత్తకోట,ఆత్మకూర్
అర్హత : ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.
ఇంటర్వ్యూ తేది:
తేది: 26.12.2022 (సోమవారం) ఉదయం 11 గం.కు
జిల్లావార్త కార్యాలయం, రాజీవ్ చౌక్, వనపర్తి నందు
ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.
సెల్: 9948271112,7702532903,9052520899

## శ్రీశ్రీ అయ్యప్ప స్వామి

## మండల పూజలో పాల్గొనున్న రావుల చంద్రశేఖర్‌రెడ్డి

**మండల పూజకు రావుల రూ.50వేల ఆర్థిక సహకారం..**



**వనపర్తి టౌన్,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** శ్రీశ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే సోమవారం జరిగే అయ్యప్ప మండల పూజలో రావుల చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొననున్నారు. దేవాలయ మండల పూజ ప్రారంభం నుంచి సంప్రదా యం ప్రకారం రూ.50వేల ఆర్థిక సహకారా న్ని ఆలయ కమిటీ అందజేశారు. ఈ సం దర్భంగా గురుస్వామి ముత్తుకృష్ణ మాటా ్లడుతూ మండల పూజకు రావుల చంద్రశేఖర్ రెడ్డి ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందిస్తారని, అదే విధంగా దేవాలయ నిర్మాణములో ఆర్థి కంగా సహకరించి దేవాలయం ముందు భాగంలో తన తల్లి పేరిట తూరుపు ముఖద్వారం కట్టిం చారని దేవాలయ అభివృద్ధికి ఎంతో సహకరించారని వారి కుటుంబాన్ని ఆ అయ్యప్పస్వామి ఆశీర్వ దించాలని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు బి.నగేష్, కోశాధికారి ప్రతాప్ రెడ్డి, ప్రకాష్ గురుస్వామి, నందిమల్ల అశోక్, గురుస్వామి, అమరేశ్వర్ స్వామి, రాంచందర్, ఎం.బాలు నాయుడు పాల్గొన్నారు.

## వెంకటాపురం నుండి ప్రగతి భవన్ వరకు పాదయాత్ర..

**కేసీఆర్ ప్రధాన మంత్రి కావాలని కోరిక..**



**అడ్డాకుల,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ప్రసాద్, చంద్రశేఖర్ అనే ఇద్దరు వ్యక్తులు వెంకటాపురం నుండి ప్రగతి భవన్ వరకకు పాదయాత్ర చేస్తున్నారు. వీరికి సంఘీభావంగా అడ్డాకుల మండల కేంద్రంలోని జాతీయ రహదారి 44 దగ్గర మండల రైతు బంధు అధ్యక్షులు తిరుపతి రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు డి.శ్రీనివాస్ యాదవ్, నాయకులు టంకరి బారు. జహంగీర్ గోరి, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని రక్షించాలంటే నాయకత్వం మారాల్సిందే..



**వనపర్తి టౌన్,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** గాంధీభవన్ నుండి వనపర్తి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పీసీసీ డెలిగేట్ తో పాటు 5మంది సభ్యులను రమ్మని పిలుపు రావ డంతో శనివారం వనపర్తి కాంగ్రెస్ నేతలు హుటాహుటిన తరలివెళ్లారు. గాంధీభవన్ లో ఉన్న ఆఫీస్ ఇన్చార్జ్ వినోద్, శంకర్ ప్ర సాద్‌కు ఇచ్చిన షోకాజు నోటీసు కు బదులు ఇస్తూ మాజీ ఎంపీ, మాజీ రైల్వే శాఖమం త్రి డా.మల్లికార్జున్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం గాంధీభవన్ ముందు మడమ తిప్పకుండా ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీని రక్షించడానికి గాంధీయ పద్దతిలో వనపర్తి కాంగ్రెస్ పార్టీని రక్షించాలని నాయకత్వం మారాల్సిందేనని నిర్ణయించుకున్నామని, ముక్తకంఠంతో వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు వక్తానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శంకర్ ప్రసాద్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సతీష్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నందిమల్ల చంద్రమౌళి, మురళి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఓ.సీ అందజేత...



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 24, ప్ర భాతవార్త:** తెల్కపల్లి మండలం ఆలేరు గ్రా మానికి చెందిన ముదిగొండ బాలస్వామి గత కొన్ని రోజులుగా కణతి సమస్యతో బా ధపడుతున్నారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఆపరేషన్ చేయించుకోలేకపోయారు. స్థానిక నేతలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దృష్టికి బాలస్వామి ఆరోగ్య పరిస్థితిని తీసుకెళ్లడం తో... స్పందించిన ఎమ్మెల్యే తన సిఫార్స్ మేరకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో బాలస్వామికి ఆపరేషన్ కోసం అవసరమయ్యే రూ.75వేల ఎల్.ఓ.సీ చెక్కును మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందించారు. బాలస్వామికి ఎల్.ఓ.సీ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించండి...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం పరిధిలో మొదటి, తృతీయ, 5వ సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి పరీక్ష నోటిఫికేషన్లు విడుదలైనట్లు నాగర్‌కర్నూల్ అంబేద్కర్ అభ్యాసకుల సహాయ కేంద్ర సమన్వయకర్త షేక్ ఖాజాబి తెలిపారు. విద్యార్థులు జనవరి 18వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించి పరీక్షలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11 నుంచి మొదటి సెమిస్టర్, ఫిబ్రవరి 20 నుంచి 3వ సెమిస్టర్, ఫిబ్రవరి 27వ తేదీ నుంచి 5వ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమవుతాయని, ఇట్టి విషయాన్ని విద్యార్థులు గమనించి పరీక్షలకు సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7382929779 నెంబరుకు లేదా కళాశాలలో సంప్రదించాలన్నారు.

## ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలి:ఏఓ నాగార్జునరెడ్డి




**లింగాల, డిసెంబరు 24 ప్రభాతవార్త :** పీఎం కిసాన్ లబ్దిదారులందరూ తప్పని సరిగా ఈకెవైసి చేయించుకోవాలని మండ ల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి కోరా రు. శనివారం మండల పరిధిలోని బాకా రం గ్రామ పంచాయతీ ఆవరణలో రైతులకు ఈకెవైసిపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఏఓ నాగార్జు నరెడ్డి మాట్లాడుతూ ఈకెవైసి చేయించు కుని రైతులు గ్రామంలో చాలామంది ఉన్నారని, మీసేవ కేంద్రాలలో, ఆధార్ కేంద్రాలలో ఈకెవైసి చేయించుకోవాలని సూచించారు. 13వ విడత పీఎం కిసాన్ నిధులు తమ బ్యాంకు ఖాతాలో జమ కావాలంటే తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈఓ శ్రీనిధి రైతులు పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగుచేయాలి..

**తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు**

**మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి**

**లింగాల, డిసెంబరు 24 ప్రభాతవార్త :** ప్రస్తుత పరిస్థితుల్లో అధికంగా పెరుగుతున్న కూలీల ఖర్చు వలన కూలీలు దొరకక రైతాంగానికిసాగు ఖర్చు అధిక మవడంతో వరినాట్లు వేయడం ఆలస్యమవుతుంది. నేపథ్యంలో వరి సాగులో ప్రత్యామ్నాయ పద్ధతులవైపు దృష్టి సారిం చాల్సిన అవసరం ఉందని మం డల వ్యవసాయాధికారి నాగార్జు నరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన దత్తా రం గ్రామ పంచయతీ ఆవర ణలో రైతులకు డ్రమ్ సీడర్ వరిసాగు పద్దతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రైతులకు కూలీల సమస్య, పెట్టుబడి తగ్గించాలనే ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డ్రమ్ సీడర్ వరిసాగు పద్దతులపై అవగాహన కల్పించడం, పైలట్ ప్రాజెక్టు కింద రైతులకు అద్దెపద్దతిలో డ్రమ్ సీడర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. డ్రమ్ సీడర్లు పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామ పంచాయతీలో అందుబాటులో ఉన్నాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగమ్మ, ఏఈఓ నరేష్ రాథోడ్, రైతులు సాయిలు, కృష్ణ, జనార్ధన్, సుధాకర్, రాజల్ పాల్గొన్నారు.




డ్రమ్ సీడర్ వరిసాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తున్న ఏఓ

# సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందుంటారు...

**- ఆర్యవైశ్య మహాసభ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ... - రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్య కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్**

అచ్చంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త:సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందుంటారని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్య కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ అన్నారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గంలోని ఉమమహేశ్వర దేవస్థానంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన సంవత్సర 2023 క్యాలెండర్ ఆవిష్కరణ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చురామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్య కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా ఆర్యవైశ్య మహాసభ నూతన క్యాలెండర్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య బంధువులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిడిదొడ్డి శ్యాంసుందర్, బచ్చు రామకృష్ణలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యులు సేవాభావంతో ప్రతి సందర్భంలో ముందడుగు వేసి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి మానవ సేవే... మాధవ సేవ అనే విధంగా కార్యక్రమాల్లో పాల్గొని తోటి వారికి ఆదర్శంగా నిలుస్తున్నారని వారు పేర్కొన్నారు. ఆర్యవైశ్య కులంలో కూడా పేద వారు ఉన్నారని, వారిని అభివృద్ధి పర్చేందుకు ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధించి ఆర్యవైశ్యుల అభివృద్ధే ధ్యేయంగా ముందడుగు వేస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నో కులాల ప్రజలను అభివృద్ధి పర్చేందుకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందని, కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలతో ఎంతో మంది అభివృద్ధి చెందుతున్నారని, ఆర్యవైశ్యులు మాత్రం తమ సొంత పనులు చేసుకొని అభివృద్ధి దిశగా



ఆర్యవైశ్య మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

కొట్టుమిట్టాడుతూ ముందుకు సాగుతున్నారని, అలాంటి ఆర్యవైశ్యులను ఆదుకోవడానికి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. సమాజంలో ఎక్కడైన దైవ కార్యక్రమాలు, సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందుండి కార్యక్రమాలను నిర్వహించి తమ వంతు సేవాభావాన్ని ప్రదర్శించి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని వారు తెలిపారు.ఆర్యవైశ్యులు సామాజిక సేవతో రాజకీయంగా అభివృద్ధి చెంది ఉన్నత పదవులను అవరోధించేందుకు కలిసి కట్టుగా ఏకతాటిపైకి రావాలని వారుపిలుపునిచ్చారు. గతంలో కొందరు రాజకీయంగా కొన్ని పదవుల వరకే సరిపెట్టుకున్నారని, ఇక ముందు ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుకు సాగే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు సాగడానికి సిద్ధంగా ఉన్నామని వారు సూచించారు. అంతకు ముందు ఆలయంలో మిడిదొడ్డి శ్యాంసుందర్, బచ్చు రామకృష్ణలతో పాటు ఆర్యవైశ్య బంధువులందరు ప్రత్యేక పూజలు గావించారు. దేవాలయ చైర్మన్ కందూరి సుధాకర్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్య కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ రూ.25వేల విరాళం అందించారు. ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు రావడం పట్ల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేస్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, కార్యనిర్వాహక కార్యదర్శి గంప శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, పలు మండలాల అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, ఉప్పు ఆంజనేయులు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పూరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పూరి రమేష్, యువజన విభాగం కోశాధికారి సామల రమేష్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పాపిశెట్టి సౌజన్య, ప్రధాన కార్యదర్శి పాపిశెట్టి భాగ్యలక్ష్మి, సూరిశెట్టి సంధ్యరాణితో పాటు అచ్చంపేట నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి ఆర్యవైశ్య సంఘం సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ 4వ జిల్లా విద్యామహా సభ..




సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మెన్ లోకనాథ్ రెడ్డి




జడ్పీ చైర్మెన్ లోకనాథ్ రెడ్డి ని సన్మానిస్తున్న టీఎస్‌యుటీఎఫ్ నాయకులు

**వనపర్తి టౌన్,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ 4వ జిల్లా విద్యా మహాసభలో భాగంగా రెండవ రోజు ప్రతినిధుల మహాసభకు ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మెన్ లోకనాథ్ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ సమాజాన్ని చైతన్య పరచడంలో గురువులకే కీలకపాత్ర ఉంటుందని అన్నారు. చిన్నతనం నుండే విద్యార్థులకు నైతిక విలువలతో పాటు, సామాజిక స్పృహ కలిగి ఉండేలా విద్యార్థులకు బోధన చేయాలని సూచించారు. టీఎస్‌యుఆర్ కు సమాజం పట్ల గల స్పృహను అభినందించారు. రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహ మాట్లాడుతూ దేశంలో సమగ్ర విద్యా విధానం ఉండాలని,అ ందరూ సమాన ఉచిత విద్యను అందించాలని ఆయన అభిప్రయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఈపీ-2020 ద్వారా దేశ విద్యా విధానాలకు తూట్లు పొడుస్తుందని ఆరోపించారు. బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటీఎఫ్ అధ్యక్షులు డి.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.రవిప్రసాద్ గౌడ్, గోపాల్‌పేట జడ్పీటీసీ భార్గవి, జీహెచ్ఎమ్ లు చంద్రశేఖర్, గణేష్, శ్రీనివాసులు, జ్యోతి హామాక్ తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలం కేటాయించండి..

**వనపర్తి టౌన్,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నెలకొల్పుటకు జిల్లా కేంద్రంలో అనువైన స్థలాన్ని కేటాయించాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ గట్టు యాదవ్ ను గీత పారిశ్రామిక సంఘం, జిల్లా గౌడ సంఘం సభ్యులు కలిసివినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోల్కొండ కోటపై జెండా ఎగరవేసి బహుజన రాజ్యాన్ని స్థాపించిన సర్దార్ పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా జరుపుటకు ఉత్తర్వులు జారీ చేయడం బహుజనులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. అలాంటి మహనీయుని వర్ధంతి, జయంతి వేడుకలు జరుపుకోవడానికి జిల్లా కేంద్రంలో విగ్రహం లేకపోవడం లోటుగా భావిస్తున్నామని అన్నారు. ఈ సమస్య గురించి గతంలో మున్సిపల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో పలుమార్లు చర్చించడం కూడా జరిగిందని అన్నారు. గతంలో పట్టణంలో ఉన్న ఇరుకు రోడ్ల కారణంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి వీలు లేకుండా పోయిందని, ప్రస్తుతం పట్టణంలో రోడ్ల విస్తరణ, వెడల్పు పనులు జరుగుతున్న కారణంగా బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాన్ని కేటాయించాలని ఆయన కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన చైర్మెన్ గట్టు యాదవ్ చిట్యాల రోడ్డులో విగ్రహ ఏర్పాటు కోసం స్థలం అనువుగా ఉంటుందని సూచించారు. పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు కోసం కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తీసుకొని స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గీత పారిశ్రామిక సంఘం, జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో చైర్మెన్ గట్టు యాదవ్ ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ.సురేష్ గౌడ్, ఎ.రామన్ గౌడ్, ఎ.భగవంతు గౌడ్, పి.కృపానందం గౌడ్, బి.సురేష్ గౌడ్, ఎ.జనార్ధన్ గౌడ్, బి.రామన్ గౌడ్, మధుసూదన్ గౌడ్, బి.వినోద్ గౌడ్, బి.శివ గౌడ్, డి.పురుషోత్తం గౌడ్, కె.రాజు గౌడ్, కె.కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మెన్‌ను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

## మంత్రికి వినతిపత్రం అందజేసిన ఆరెకటికలు

**గండీడ్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** జిల్లా ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రమంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్‌ను ఆరెకటికల మాంసవృత్తిపై వస్తున్న ఉదంతాల గురించి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. మంత్రి వెంటనే స్పందిస్తూ మీట్ కార్పొరేషన్ అధికారి రామచందర్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ ఆరెకటికలకు సంబంధించిన మాంసపు విక్రయాలు వారే కొనుక్కునే విధంగా వారు అమ్మే విధంగా ఉండాలని ఏ ఒక్కరు ఆ వృత్తిపై ఇలాంటి అపోలు ఉండొద్దని ఎప్పటినుండో మాంసపు వృత్తి తరాల నుండి వారు అమ్ముతున్నారని సంతలకు వెళ్లే బదులు ఇక్కడనే తక్కువ ధరకు వచ్చే విధంగా వారికి ప్రభుత్వం నుంచి అందించడం ద్వారా అరెకటికగా వృత్తిదారులు లబ్ది పొందుతారని వారు ఫోన్ ద్వారా మాట్లాడారు. ఆ కులానికి ఎక్కడ అన్యాయం జరిగినా నేను ముందుంటానని వారు తెలిపారు. కార్యక్రమంలో గండీడ్ మండల ఆరెకటికలకు స్థలం కోసం తహసిల్దార్‌కు జ్యోతికి ఫోన్ చేసి ఆరెకటికలకు 1000 గజాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని వారికి ఫోన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరెకటిక సంఘం అధ్యక్షులు ఎన్. ప్రభాకర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వినయ్‌కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగరాజు, రామచంద్ర, జి. రామ్మోహన్, జి. వెంకటేష్, గండీడ్ మండల అధ్యక్షులు శంకర్, మండల ప్రధాన కార్యదర్శి వీరాజీ,నాగోజీ, శ్రీనివాసులు పాల్గొన్నారు.



మంత్రికి వినతి పత్రం సమర్పిస్తున్న ఆరెకటికలు

## స్వచ్ఛ సైనికులు..!

**మున్సిపల్ చైర్మన్ నర్సింహులు**

**పారిశుధ్య కార్మికులకు స్వచ్ఛ అవార్డులు**



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, డిసెంబర్24ప్రభాతవార్త:** ఏ ఒక్కరికీ అంటు వ్యాధులు రాకుం డా, అందరి ఆరోగ్యాలు కాపాడుతూ తమకేమైనా పట్టించుకోకుండా ముందుకు రోజు వారి విధులు నిర్వ హిస్తున్న కార్మికులు కూడా స్వచ్ఛ సైనికులు అని ము న్సిపల్ చైర్మన్ నర్సింహు లు అన్నారు. మహబూబ్‌న గర్ మున్సిపాలిటీ పరిధిలో ని 49 వార్డుల్లో మున్సిపల్ కార్మికుల కు స్వచ్ఛ అవార్డులను అందజేశారు. ఈమేరకు మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, కమిషనర్ ప్రదీప్‌కుమార్ అవార్డులను అందజేశారు. కరోనా సమయంలో కార్మికుల సేవలు మరువలేనివని గుర్తు చేశారు. కార్మికులు రోడ్లను శుభ్రం చేయకుంటే డ్రైనేజీలు శుభ్రం చేయకుంటే మానవ మనుగడ ముందుకు సాగదని వాళ్లే ఫ్రంట్‌లైన్ వారియర్స్ అని ప్రశంసించారు.

## ఇంటి వద్ద ఉన్నా వాహనాలకు టోల్ ఫీజు..!

**ఆందోళనకు దిగిన వాహనదారులు**



**మహబూబ్‌నగర్ ప్రతినిధి,డిసెంబర్ 24,ప్రభాతవార్త :** ఎక్కడికి బయటికి వెళ్లకుండానే.. కనీసం తమ కారు బయటికి తీయకుండానే టోల్ ఫీజు కట్ అయిన సంఘటన వెలుగులోకి వచ్చింది. మెసెజ్ చూసిన వాహనదారులు లబోదిబో మంటూ ఆందోళన చెందారు. వివరాల్లోకి వెళ్తే..మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం మున్ననూర్ టోల్ ప్లాజా వద్ద వాహనాలు వెళ్లినట్లు టోల్ ఫీజు కట్ అయినట్లు వాహనదారులకు మెసేజ్ రావడంలో ఆశ్చర్యపోయారు. ఇంటి దగ్గరున్న వాహనాలు టోల్ కట్ కావడం ఏంటని ఆందోళన చెందుతున్నారు. ఈమేరకు మన్ననూర్ టోల్ గేట్ వద్ద వాహన యజమానులు ఆందోళనకు దిగారు.మండల నాయకులతోపాటు వాహనదారులు సైతం ఆందోళనకు దిగడంతో ఎస్సై రాములు ఆందోళనకారులతో మాట్లాడారు. టెక్నికల్ సమస్య వల్ల డబ్బులు కట్ అయ్యాయని సిస్టం అప్‌డేట్ సమస్య ఏర్పడిందని తెలిపారు. ఈమేరకు పూర్తి స్థాయిలో విచారణ చేపడుతామని సర్దిచెప్పారు. తమకు కట్ అయిన డబ్బులు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు.

## దేవాలయాన్ని సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి



**మల్దకల్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని గద్వాల సీనియర్ సివిల్ జడ్జి గంటా కవితాదేవి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి దేవాలయ చైర్మన్ ప్రహ్లాదరావు,అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు చేయించి స్వామివారి శేషవస్త్రం బహూకరించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, సీతారాంరెడ్డి, శేషంపల్లి తిమ్మారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బాబురావు, చంద్రశేఖర్‌రావు, ఎలుక వెంకటన్న తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ భరత్

**వంగూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా యాదవ సంఘం అధ్యక్ష లు లాలుయాదవ్, వంగూరు మండల ఎంపీపీ భీమమ్మ తాత వంగూరు మండలం కొండారె డ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి మృతి చెందారు. మృ తుని కుటుంబాన్ని కల్వకుర్తి జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్ పరామర్శించి మృతదే హంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. భరత్‌ప్రసాద్ వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కత్తితో దాడి... మృతి చెందిన యువకుడు

**అచ్చంపేట, డిసెంబర్ 24,ప్రభాతవార్త:** కత్తితో దాడి చేసిన సంఘ టనలో యువకుడు మృతి చెందిన సంఘటన అమ్రాబాద్ మండ లం మాచారం కాలనీలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీ సు లు తెలిపిన కథనం మేరకు మాచారం కాలనికి చెందిన దాసరి లింగస్వామి (24)పై శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో కడుపులో దాడి చేయడంతో లింగస్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు పోలీసులకు సమాచార మివ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహా న్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి పంచనా మా నిర్వహించి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సీసీ డ్రైన్ నిర్మాణ పనుల పరిశీలన

**కల్వకుర్తి, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ పరిధిలో ని గచ్చుబావి వద్ద చేపడుతున్న సీసీ డ్రైన్ నిర్మాణ పను లను కల్వకుర్తి ము న్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గచ్చుబావి వద్ద చేప డుతున్న సీసీ డ్రైన్ నిర్మా ణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తా మన్నారు. కార్యక్రమంలో ఏఈ శివకృష్ణ, సతేందర్‌రెడ్డి, మున్సిప ల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విహార యాత్ర..

**విద్యార్థులను తీసుకెళ్లిన ఒక పాఠశాల యాజమాన్యం**

**పదర,డిసెంబరు24ప్రభాతవార్త:** ప్రభుత్వం విద్యాశాఖ విహారయాత్ర లకు వెళ్లవద్దని ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చినప్పటికి పదర మండల కేంద్రంలో గల ఒక స్కూల్ యాజమాన్యం అత్యుత్సాహం ప్రదర్శిం చి విద్యార్థులను శనివారం డిసిఎంలో 40మంది విద్యార్థులను ఒక్కొ క్కరి నుంచి 1500ల రూపాయలు వసూలు చేసి విజయవాడ పరి సర ప్రాంతాలకు సంబంధించి ఆరు ప్రదేశాలను చూపేందుకు యాత్రకు తీసుకెళ్లడం జరిగింది. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ విహారయాత్రకు తీసుకెళ్లిన సదరు పాఠశాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని పాఠశాల అనుమతులను రద్దు చేయాలని విద్యా ర్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలు కోరుతున్నారు.

## వారాబంది పద్ధతిలో.. సాగునీటికై ప్రణాళికలు..!

**మొదటి పేజీ తరువాయి భాగం...**

మంత్రి దృష్టికి తెచ్చారు.డీ10 కింద 10వేల ఎకరాలు ఉన్నా2వేల ఎకరాలకే నీరందుతుందని, డిస్ట్రిబ్యూటరీ కాలువలు అసంపూ ర్తిగా ఉన్నాయన్నారు. గతంలో మెత్తగా ఉన్నచోట మట్టి తీసి గట్టిగా ఉన్నచోట పనులు గాలికి వదిలేశారని దానివల్ల చివరి ఆయకట్టుకు నీరందడం లేదన్నారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందక గ్రామాలలో గొడవలు జరుగుతున్నాయన్నారు. చిన్న చిన్న ఇబ్బం దులు తీర్చగలిగితే మరో 50వేల ఎకరాలకు సాగునీరు అందు తుందని మంత్రి ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నా రు. సమస్యలన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలంపూర్ ఎమ్మెల్యే వీఎం అబ్రహాం మాట్లాడుతూ ఆర్డీఎస్ కింద సాగునీటికి బాగా ఇబ్బందులున్నాయ ని, నీటిపారుదల శాఖ ద్వారా సాగునీరు వృధా కాకుండా చూడా లన్నారు. ఎత్తిపోతల పథకాల కింద సాగునీటికి సమస్య లేకుండా చూడాలని సూచించారు. వారంబందీ ప్రకారం నీటిని విడుదల చేసి రైతులందరికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సురభి వాణిదేవి మాట్లాడుతూ ప్రణాళిక చేసు కుంటే సాగునీరు వృధా చేయకుండా ఉంటుందన్నారు. పక్కనే కృ ష్ణానది ఉన్నా అలంపూర్ ప్రాంతంలో సాగునీటికి ఇబ్బందులే ఉన్నాయని, అందుబాటులో ఉన్న నీటతో పంటలు ఎండకుండా కాపాడుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్, వనపర్తి కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష, గద్వాల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లా డుతూ ఈ సమావేశంలో తీసుకున్న తీర్మాణాలు తమ జిల్లాలలో పటిష్టంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో జడ్పీచైర్మన్లు సరిత తిరుపతయ్య, శాంతాకుమారి, సీఈలు హమీద్‌ఖాన్, రఘునాథరావు,ఎస్ఈలు సత్యశీలారెడ్డి, శ్రీనివాసరావు, విజయభాస్కర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ధర్మతేజ, పార్థసారథి, ఈఈలు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# తండాల అభివృద్ధికి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలి

◆ తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మనాయక్

**అచ్చంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న గిరిజన తండాలు, గూడేంలా అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు తండాలకు రెవెన్యూ హోదా కల్పించి ప్రత్యేక అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అమ్రాబాద్ మండల కేంద్రంలోని మైనార్టీ కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ గిరిజన సంఘం అమ్రాబాద్ మండలం 4వ మహాసభ రాజ్‌గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్‌లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో చిన్న, పెద్ద దాదాపు 13వేల తండాలు, గూడేలు ఉన్నాయన్నారు. తరతరాలుగా మౌలిక సదుపాయాలు లేక అభివృద్ధిలో వెనుకబాటుకు గురయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు ఇస్తున్న అరకొర నిధులతో తండాలు అభివృద్ధి కావడం లేదని, జనరల్ గ్రామ పంచాయతీలకు ఇచ్చినట్లుగానే నూతనంగా ఏర్పాటైన తండాల గ్రామ పంచాయతీలకు ఇవ్వడం వల్ల మౌలిక సదుపాయాలకు ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వివిధ గ్రామఅభివృద్ధి పథకాలకు నిధులు సరిపోకపోవడంతో తండాల గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు బయట నుంచి అప్పులు చేసి ఖర్చు పెడుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను సక్రమంగా ఇవ్వకపోవడంతో తెచ్చిన అప్పులు కట్టకోలేక మానసిక వేదనకు గురైఅనేక మంది గిరిజన సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తండాలు అభివృద్ధికి నోచుకోవాలంటే రాష్ట్ర



మాట్లాడుతున్న తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మనాయక్

ప్రభుత్వం కోటి రూ॥ల చొప్పున నిధులు ఇచ్చేలాగా వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన వాటికి రెవెన్యూ హోదా ఇవ్వకపోవడంతో గ్రామాల్లో జరిగే భూమి లావాదేవీలు, ఇతర ఆదాయ వనరులు రావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంనూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలకు రెవెన్యూ హోదా కల్పించడంతో పాటు తండాల అభివృద్ధికి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.నల్లమల్లఅడవుల్లో నివాసం ఉంటున్న గిరిజనులను యురేనియం పేరుతో తరలించాలనే కుట్రను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలన్నారు. నల్లమల్ల అడవుల్లో కాగితం పరిశ్రమలు ఏర్పాటు చేసి గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పదర మండలఅధ్యక్షులు దగ్ననాయక్, నాయకులు రవీందర్, చంద్రమౌళి, జైపాల్, తులసీరాం, బీక్య,బొజ్య, లచ్చిరాం, రాముడు తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో శనేశ్వర స్వామికి తిల తైలాభిషేక పూజలు

**బిజినేపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందివడ్డెమానన గ్రామంలో శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వరస్వామికి పుష్య మాసం పాడ్యమి తిథిరోజు శనివారం వివిధ జిల్లాల, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో తిల, తైలాభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథశాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనేశ్వరస్వామికి శనిగ్రహదోష నివారణకు శనివారం పూజించడం, దర్శించుకోవడం శనేశ్వరస్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించుకుని గ్రహదోష ఉపశమనం పొందుతున్నట్లు తెలిపారు. పుష్య మాసం శనేశ్వరస్వామికి అత్యంత ప్రీతికర మాసమని, ఈ మాసంలో శనేశ్వర దేవున్ని కొలిచిన,పూజించిన విశేషఫలితం ఉంటుందన్నారు. పరమ శివుని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. అయ్యప్ప దీక్ష స్వాములు వివిధ ప్రాంతాలు, జిల్లాల నుండి భక్తులు, భక్తి శ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయ ఆవరణలో గల బ్రహ్మసూత్రం గలపరమశివునికి ప్రత్యేకంగా వివిధ ప్రత్యేక పూజా ద్రవ్యాలతో రుద్రాభిషేకాలు,అర్చనలు, భక్తి శ్రద్ధలతో దర్శించుకుని, అనంతరం స్వామివార్లకు నివేదించిన ప్రత్యేక నైవేద్యాలను తీర్థ



నంది వడ్డెమాన్‌లోని శనేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

ప్రసాదాలను భక్తులకు వితరణ చేశారు.నీటి సౌకర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో ఆలయచైర్మన్ గోపాలరావు, గ్రామ సర్పంచ్ వంగ సుదర్శన్‌గౌడ్, కమిటిసభ్యులు ప్రభాకరచారి, పుల్లయ్య, జగత్ చంద్ర య్య, వీరశేఖరాచారి, ఆలయ సహాయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమ్మయ్య,జయంత్, సిబ్బంది గోపాల్‌రెడ్డి భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

**గద్వాల టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శనివారం గద్వాల పట్టణంలోని ఎంఎఎల్‌డి డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వినియోగదారుల హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి, తెలంగాణ కన్స్యూమర్ ఫోరం సభ్యులు, జిల్లా అధ్యక్షులు పి. చిన్నకృష్ణ, ప్రధాన కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు వి. రాఘవగౌడ్, మీడియా ఇంఛార్జి బి. అనిల్‌కుమార్ పాల్గొని కన్స్యూమర్ ఫోరం వివరాలు తెలిపారు. డిఎస్ఓ రేవతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జడ్పీ సీఈఓ ముసాయిదాబేగం, డిఇఓ సిరాజుద్దీన్,ఆర్టీసి డిప్యూటి మేనేజర్ దేవేందర్‌గౌడ్, కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ శివారెడ్డి, నారాయణ, ఆనంద్‌కుమార్, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.



# గాలన్న కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి

- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** సిద్ధాపూర్ అటవీశాఖ సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న గాలన్న గత కొద్ధి రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం కొండనాగుల గ్రామంలో గాలన్న కుటుంబాన్ని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో ఉండి మృతి చెందిన గాలన్న కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



గాలన్న మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీనివాస కల్యాణ మహోత్సవం

- శ్రీశ్రీనివాస కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు
- వెంకటేశ్వరుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్యే

**గద్వాల రూరల్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ దంపతులు బిఎస్ కళావతి కేశవ్ గురుస్వామి ఆధ్వర్యంలో అచలాండ కోటి బ్రహ్మండ నాయకుడు అయిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి శ్రీనివాస కళ్యాణ మహోత్సవం, స్నపన తిరుమంజనం, అభిషేకం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్వాల ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత హాజరయ్యారు. ముందుగా మున్సిపల్ ఛైర్మన్ దంపతులు స్వామివారికి మంగళ వాయిద్యాల నడుమ స్నపన తిరుమంజసం,అభిషేకం, శ్రీశ్రీనివాస కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.మహబూబ్‌నగర్‌కు చెందినపండితులు శ్రీనివాసచార్యుల వారు స్వామివారికి హోమం, రంగురంగుల పూలతో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం గద్వాల ఎమ్మెల్యే దంపతులు, ఛైర్మన్ దంపతులు స్వామివారి మహామంగళహారతి, తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొంది తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో రైతులకు, గద్వాల పట్టణ ప్రజలపై ఉండాలని, అలాగే అందరికి అన్ని వర్గాల్లో,అన్ని వ్యాపారాల్లో దినదినాభివృద్ధి చెందుతూ ఆ వెంకటేశ్వరస్వామివారి ఆశీస్సులుఎల్లవేళ్లలా గద్వాలనియోజవర్గం ప్రజలందరికి ఉండాలని కోరుతూ అందరు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు వారి కుటుంబ సభ్యులతో, సుఖ సంతోషాలతో ఉండాలని మన స్ఫూర్తిగా భగవంతున్ని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గురుస్వామి కేశవ్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వరస్వామి శరణాగతి మండల దీక్షలు మాలాధారణ స్వీకరించి భక్తి శ్రద్ధలతో 41 రోజులపాటు పసుపు వస్త్రాలు ధరించి వివిధ ప్రత్యేక పూజలుస్వామి వారిని కొలుచుకుని పూజలు, భజనలు, నియమ నిష్టలతో చేస్తారని తెలిపారు. భక్తులు దీక్షలు పూనుకుని వెంకటేశ్వరస్వామి



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

వారిని ధ్యానించడంతో వారి కుటుంబానికి అష్టైశ్వర్యాలు, సకల లాభాలు, ఆరోగ్యం సిద్ధిస్తుందనిఛైర్మన్ తెలిపారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మున్సిపల్ వైస్ ఛైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్, కో ఆప్షన్ మెంబర్లు, జమ్ములమ్మ, ఆలయ కమిటి ఛైర్మన్, డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, టౌన్ యూత్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.







## ఉప్పునుంతల జడ్పీటిసిపై కేసు నమోదు

**ఉప్పునుంతల, డిసెంబరు24 ప్రభాతవార్త:** జడ్పీటిసి ఎన్నికల సమయంలో ఎన్నికల అఫ్ డెవిట్‌లో తప్పుడు సమాచారం పొందుపర్చి ఎన్నికల అధికారిని తప్పుదారి పట్టించారని హైదరాబాద్‌లోని బాలాపూర్ మండలం చింతలకుంటకు చెందిన పగిళ్ల జోజి కోర్టు ఆశ్రయించడంతో కోర్టు పేపర్ మేరకు ఉప్పునుంతల జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్‌గౌడ్ తెలిపారు. ఎన్నికల అఫ్ డెవిట్‌లో హైదరాబాద్‌లో ఉన్న ఇండ్లు, ప్లాట్లు పొందుపర్చకుండా హైదరాబాద్‌లో ఓటర్ ఐడి, ఉప్పరిపల్లిలో మరో ఓటరు గుర్తింపు కార్డు ఉందని గతంలో జడ్పీటిసిపై కేసు నమోదైనట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ఎల్‌ఈడీ లైట్లు మంజూరు చేసిన ఎంపీకి కృతజ్ఞతలు

**వెల్దండ, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మర్రిగుంత తాండ గ్రామ పంచాయతీకి చెందిన ఎల్‌ఈడీ లైట్లు మంజూరు చేసిన ఎంపీ పోతుగంటి రాములుకు గ్రామ సర్పంచ్ శ్రీనునాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనునాయక్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మర్రిగుంత తండాను అభివృద్ధి పర్చేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన లక్ష్మయ్య, అదే గ్రామానికి చెందిన గుర్రం కలమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు.మృతుల కుటుంబ సభ్యులను శివం యూత్ సభ్యులు పరామర్శించి ఆయా కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాలను శివం యూత్ ఆధ్వర్యంలో అన్ని విధాల ఆదుకుంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజినాయక్, యూత్ సభ్యులు కృష్ణ నాయక్, శ్రీనునాయక్,నర్సింహ్మా,ఆంజనేయులు,భుజంగం, రవినాయక్, లక్ష్మిపతి నాయక్, రమేష్, శ్రీనుయాదవ్, సంతోష్‌నాయక్, తదితరులు ఉన్నారు.

## నేడు మున్నూరు కాపు వివాహా పరిచయ వేదిక

**వెల్దండ, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** కాచిగూడ మున్నూరు కాపు వివాహా పరిచయ వేదిక ఆదివారం ఏర్పాటు చేయడమైందని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కమటం చక్రపాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాచిగూడ మున్నూరు కాపు మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించినున్న వివాహ పరిచయ వేదికను మున్నూరు కాపు యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు పరిచయ వేదిక కొనసాగుతుందన్నారు.

## కారు-స్కూటీ ఢీ: వ్యక్తికి గాయాలు

**వెల్దండ, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** పెద్దాపూర్ గ్రామ స్టేజీ ఈదుల చెరువు సమీపంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై ఆమనగల్లు నుంచి వెల్దండకు స్కూటీపై వరికుప్పల రాములు వస్తుండగా వెనుక నుంచికారు ఢీకొనడంతో స్కూటీపై ఉన్న రాములుకు గాయాలయ్యాయి. గాయాలైన రాములును చికిత్స నిమిత్తం కల్వకుర్తిలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.రాములుకుమారుడు కొండల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## క్రిస్మస్ దుస్తుల పంపిణీ

**కొత్తకోట,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అమబాకుల గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందజేసిన క్రిస్మస్ కిట్లను క్రైస్తవులకు సోదరులకు శనివారం ఫాస్టర్ ఎన్.నాగభూషణం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ క్రైస్తవులు సంతోషంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని మతాలు, కులాలకు అతీతంగా పండుగలను జరుపుకోవాలని అన్నారు. మహిళలకు వితంతువులకు, వృద్ధులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, నగేష్, ఎర్రన్న, బాలస్వామి,పెంటన్న, కర్రెమ్మ, బాలమ్మ, మేరీ, తదితరులు పాల్గొన్నారు.



## బాధితుడిని పరామర్శించిన డిసిసి అధ్యక్షుడు



నవోదయ ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శిస్తున్న డిసిసి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

**దేవరకద్ర, డిసెంబరు 24 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లోని నవోదయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవరకద్ర మండలం కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన నీలి ఆంజనేయులును శనివారం డిసిసి అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి పరామర్శించారు. ఆసుపత్రిలో నీలి ఆంజనేయులుకు శస్త్ర చికిత్స జరిగి చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మధుసూదన్‌రెడ్డి కౌకుంట్ల మండల నాయకులతో కలిసి ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని మధుసూదన్‌రెడ్డి పరామర్శించారు.ఆసుపత్రి వైద్యులు వైద్యులను అడిగి కొన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆంజనేయులుకు మెరుగైన చికిత్స అందించాలని ఆయన వైద్యులను సూచించారు. ఈ సందర్భంగా బాధితుడికి ఆర్థికసహాయాన్ని అందజేశారు.కార్యక్రమంలో జిఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**వెల్దండ, డిసెంబర్24, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పల్గు తాండకు చెందిన రామావత్‌చంద్రు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుని కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేలను ఫౌండేషన్ సభ్యులు శనివారం చంద్రు కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు చంద్రు కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ మాత్రం అధైర్య పడవద్దని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్, సర్పంచ్ బిక్యనాయక్, నాయకులు గోపాల్‌నాయక్, ధర్మనాయక్, శంకర్‌నాయక్, రమేష్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



# రేపు గోపాల్‌పేట, పెద్దమందడి మండలాల్లో మంత్రి నిరంజన్‌రెడ్డి పర్యటన

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు: ఎంపీపీ తూడి మేఘారరెడ్డి

**పెద్దమందడి,డిసెంబర్24 ప్రభాతవార్త:** సోమవారం గోపాల్‌పేట, పెద్ద మందడి మండలాల్లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పర్యటించనున్నట్లు మండల ఎంపీపీ తూడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు గోపాల్‌పేట మండలంలో బుద్దారం గ్రామంలో రైతువేదిక దగ్గర కమ్యూనిటీ లబ్ధిదారులకు సబ్సిడీపై కోళ్ల పంపిణీ నిర్వహిస్తారని అనంతరం 10గంటలకు లక్ష్మీ తాండాలో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తా రని ఆయన తెలిపారు. 10.30గంటలకు పాటిగడ్డతాండా లో గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని అన్నారు. పెద్ద మందడి మండలంలో 11గంటలకు గట్లఖానాపూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, అదనపు గదుల ప్రారంభోత్సవం, వాల్మీకి భవన నిర్మాణానికి శంకుస్థాపన, 12.45గంటలకు అమ్మపల్లి గ్రామ పరిధిలో ఎఫ్‌డీ ఆర్ రోడ్లకు శంకుస్థాపన, 1.30గంటలకు మంగంపల్లి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్, ఎఫ్‌డీఆర్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, తెలంగాణ క్రీడా ప్రాంగణం, వైకుంఠ ధామం ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారని తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు పెద్దమందడి మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ భవనం, ఆయుష్ దవఖానా, సీసీడ్రైన్ ప్రారంభోత్సవంలో పాల్గొనున్నారని అన్నారు. 4గంటలకు మణిగిల్ల గ్రామంలో వైకుంఠదామం ప్రారంభోత్సవం, 4.30గంటలకు జగత్పల్లీ గ్రామంలో వాల్మీకి భవనం చెక్ డ్యామ్ దగ్గర రోడ్డు ప్రారంభోత్సవం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మా ణానికి శంకుస్థాపన నిర్వహించనున్నారని జిల్లా స్థాయి, మండలాల, గ్రామాల ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని ఎంపీపీ పిలుపునిచ్చారు.



## లాయర్లపై దాడులను అరికట్టాలి





**వనపర్తి టౌన్,డిసెంబర్24 ప్రభాతవార్త:** అచల భారత న్యాయవాదుల సంఘం వనపర్తి జిల్లా 3వ మహాసభలు వనపర్తి పట్టణంలో శనివారం ఎఐఎల్‌యు రాష్ట్ర కమిటీ సభ్యులు వనగంటి నాగేశ్వర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ఐలు సంఘం రాష్ట్ర కార్యదర్శి యన్నెం శెట్టి వేణు గోపాల్ రావు పాల్గొని వారు మాట్లాడుతూ లాయర్ల సంక్షేమం కోసం లాయర్ల హక్కుల సాధన కోసం ఎఐఎల్‌యు సంఘంగా అనేక పోరాటాలు ఆందోళనలు నిర్వహించి లాయర్ల సమస్యల పరిష్కారానికి పని చేస్తున్నామని తెలిపారు. లాయర్లపై దాడులు జరుగుతున్నాయని ఈ దాడులను అరికట్టాలని ప్రభుత్వం లాయర్ల సంక్షేమానికి నిధులు మంజూరు చేయాలని, లాయర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లాయర్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, లాయర్లు చనిపోతే రూ.10లక్షలు ఇవ్వాలని ఖాళీగా ఉన్న జడ్జీ పోస్టులను మంజూరు చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్, న్యాయవాదులుపురుషోత్తం, ఎం.ఆంజనేయులు, డి.కృష్ణయ్య, శివన్న, తిరుపతయ్య, షాకీర్ హుస్సేన్,రాంధూళి,యాదగిరి, నరేందర్, ఎ.భరత్ కుమార్ రఘు,బి.ఆంజనేయులు, రియాజ్, జయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న స్టాల్స్

**కొత్తకోట,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** పట్టణంలోని కొత్తకోట పీపుల్స్ స్కూల్‌లో గణిత శాస్త్రేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శనివారం విద్యార్థులు స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. గణితానికి సంబందించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణంలోని ప్రముఖులు తిలకించారు. తరగతి గదిలో పాఠ్యాంశాలుఎలా బోధిస్తారో అదే విధంగా విద్యార్థులు ప్రదర్శన స్టాల్స్‌లో ఏర్పాటు చేశారు. సుమారుగా 104 స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు పాఠశాల చైర్మెన్ రాజవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి, చంద్రమోహన్‌రెడ్డిలతో పాటుఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.



స్టాల్స్‌ను తిలకిస్తున్న ఛైర్మన్ రాజవర్ధన్‌రెడ్డి

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటాను..

▸▸ ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, డిసెంబర్24,ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్క రించడంలో తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 4వ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఉపాధ్యాయులే సమాజాన్ని తీర్చిదిద్దేవారని, వారి నుంచి మనం ఎంతో నేర్చుకోవాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులు లేక చాలాకాలం నుంచి ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు నూతన పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చి ఇబ్బందులకు గురి చేస్తుందని,నూతన పెన్షన్‌ను రద్దుచేసే వరకు మీ వెంటే ఉండి పోరాడుతానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, జిల్లా అధ్యక్షులు వహిద్‌ఖాన్,జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీధర్‌శర్మ, రాష్ట్ర నాయకులు ఆర్.కృష్ణ, చిన్నయ్య, శంకర్,రాంచంద్రు,లలితబాయి,ఆర్.లక్ష్మణ్,బాబురావు, మల్లిఖార్జున్, అజయ్, చందు, బాలరాజు, రవి, జవహర్ తదితరులు ఉన్నారు.

## అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే నెపంతో భర్తను మట్టుబెట్టిన భార్య



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రంగస్వామి

**గద్వాల టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంట కాలనీకి చెందిన మహిళ కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తూ ప్రియుడు రఫీతో కలిసి గత ఆరు నెలలనుండి అక్రమ సంబంధం కొనసాగిస్తూ, తమ అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడనే నెపంతో ప్రియుడితో కలిసి భర్తను చున్నీతో గొంతునులిమి చంపి మూర్ఛవ్యాధితో చనిపోయాడని మృతుని అన్న మహ్మద్ అజీమ్‌కు ఫోన్‌ద్వారా వెల్లడించారు. కుటుంబ సభ్యులు బోరబండ నుండి గద్వాలకు చేరుకుని మృతుని గమనించగా ఒంటిపై పలు గాయాలు, గొంతుపై గాట్లు చూసి అనుమానం రావడంతో గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో మృతుడి భార్యపై ఫిర్యాదు చేశారు. అనంతరం డీఎస్పీ రంగ స్వామి ఆధ్వర్యంలో కేసు విచారణ చేపట్టిన పోలీసులు మృతుడి గొంతుపై గాట్లు చూసి హత్యగా భావించిన ఆ కోణంలో విచారణ చేపట్టి మృతుడి భార్య మహ బూబ్‌బీని తమదైన శైలిలో పోలీ సులు ప్రశ్నించగ తాను నిజం ఒప్పుకుంది. రఫీ అనే వ్యక్తి మహ బూబ్‌బీ షాపుకు కూరగాయలు సరఫరా చేస్తున్న క్రమంలో వారిద్దరి మధ్య పరిచయం అక్రమ సంబంధానికి దారి తీసినట్లు తెలుస్తోంది. ఇద్దరిని శనివారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.

## మంత్రి నిరంజన్‌రెడ్డికి వినతి



**వనపర్తి టౌన్,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** క్రైస్తవ సమాధుల స్థలం అభివృద్ధికి రూ.2కోట్లు, స్థలం కేటాయించినందుకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి కల్వరి టౌన్ చర్చి పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని దశాబ్దాలుగా సమాధులకు స్థలం లేక అవస్థలు పడుతున్న కల్వరి టౌన్ చర్చి సభ్యులకు మంత్రి నిరంజన్ రెడ్డి 974/2 సర్వే నెంబర్లు రెండు ఎకరాల భూమి కేటాయించడం పట్ల కల్వరిటౌన్ చర్చి పెద్దలుజి.ప్రసాద్, గంధంరంగస్వామి,పరంజ్యోతి, భాస్కర్, పానుగంటి రాములు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంత్రి నిరంజన్ రెడ్డి రెండు ఎకరాలు కేటాయించిన భూమిలో భూమి లెవలింగ్ కొరకు, బోర్‌వెల్, ప్లానిటేషన్,ఇతనేత్ర వసతుల కోసం షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ మంత్రి కొప్పులఈశ్వర్‌కి నిధులు మంజూరు చేయల్సిందిగా మంత్రి నిరంజన్ రెడ్డి లేఖ రాశారని వారు గుర్తు చేశారు. పవి త్రమైన క్రిస్మిస్ రోజున మంత్రి నిరంజన్‌రెడ్డి టౌన్ కల్వరి చర్చి శుభ సూచకరమైన వార్తను అందించారని వారి ప్రభువు అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలని మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిసి కోరారు.

## పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



సెమీ క్రిస్మస్ వేడుకలలో గాయిత్రి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

**శ్రీరంగాపూర్,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గాయిత్రి ప్రైవేటు పాఠశాలలో శనివారం ఘనంగి సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్రిస్మస్ తాత గా టి.విఘ్నేష్‌కుమార్ వేషధారణ అందరిని అలరించింది. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను, క్రీస్తు జన్మఘట్టాన్ని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. కరెస్పండెంట్ గంగాధర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తూ ఎల్లప్పుడు ప్రేమను, కరుణ ను కలిగి ఉండాలని బోధించారని తెలిపారు. ప్రతి ఒక్కరు క్షమాగుణంతో సర్వప్రాణులను ప్రేమిస్తే యవత్ ప్రపంచం సుఖశాంతులతో ఉంటుందని అన్నారు. యేసు క్రీస్తు ఘనతను అభివర్ణిస్తూ క్రీస్తుశకం, క్రీస్తు పూర్వం కాలాన్ని విభజించడం ఏసుక్రీస్తు గొప్పతనానికి నిదర్శనమని కొనియాడారు. యేసుక్రీస్తు అందరికి ఆదర్శప్రాయుడని ఆయన మార్గం అనుసరణీయమని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచాపెట్టారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయపడ్డ వ్యక్తికి ఎల్‌ఓసీ అందించిన మంత్రి



**పెబ్బేరు,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీ నివాసి విష్ణు వేరుశనగ పంట దగ్గర వేరుశనగ మిషన్ లో ప్రమాదవశాత్తు చేతులుపడి గాయపడిన విసయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ విషయాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధిఎల్‌ఓసీఅందించారు.ఈ సందర్భంగా లబ్దిదారుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదసమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎల్ఓసీ ఆర్థిక భరోసా కల్పిస్తుందని మంత్రి కి, సహకరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నూతన ఎస్సైని కలిసిన అభిమన్యురెడ్డి యువసేన నాయకులు



**రాజాపూర్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్‌లో ఇటీవలే నూతనంగా ఎస్సై వెంకట్‌రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అభిమన్యురెడ్డి యువసేన నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ అభిమన్యురెడ్డి యువసేనమండల అధ్యక్షులు రామకృష్ణగౌడ్, గౌరవాధ్యక్షులు వెంకటయ్యగౌడ్,ఎఎంసి డైరెక్టర్ అల్లె తిరుపతయ్య, యూత్‌వింగ్ బంగారి వెంకటేష్, రాచమల్ల యాదగిరి, కొర్ర హతిరామ్ నాయక్, కరుణాకర్‌గౌడ్,వనపర్తి అరుణ్,నజీమ్, హరికృష్ణ గౌడ్, హనుమంతు, నవీన్, సాలీమ్, నర్సింహా, కె.రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

● క్రిస్మస్ పండగ సందర్భంగా బట్టలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**గద్వాల రూరల్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రిస్మస్‌పండగ సందర్భంగా నియోజకవర్గం పాస్టర్లకు స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బట్టలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రిస్మస్ పండగ కానుకగా పాస్టర్లకు బట్టలు అందజేశారు. క్రిస్మస్ పండగను పురస్కరించుకుని ఎమ్మెల్యే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లు ఎమ్మెల్యే గురించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరీ, సోదరులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలు అన్ని మతాలను గౌరవిస్తూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్ర కెసిఆర్ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండగ సందర్భంగా నిరుపేదలైన క్రైస్తవ సోదరులకు పండగ కానుకగా బట్టలు పంపిణీ, విందు ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని కెసిఆర్ బడుగు, బలహీన వర్గాలకు చెందిన క్రైస్తవ సోదరులు అభివృద్ధి కొరకు ఎస్సీ షెడ్యూల్ కులాల సహకారంతో అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దళితబంధు పథకాన్ని కూడా ప్రవేశపెట్టి దళితుల అభ్యున్నతి కోసం కృషిచేయడం జరుగుతుందన్నారు. గద్వాల నియోజకవర్గంలోని ఎన్నికల సమయంలో చెప్పిన విధంగానే అన్ని గ్రామాలలో చర్చి దగ్గర వేడుకలు జరుపు కోవడానికి కమ్యూనిటి ఫంక్షన్ హాల్‌లో నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. ఏసుప్రభు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం, గద్వాల రైతాంగం, వ్యాపార సంస్థలు, విద్యా, వైద్య, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రజలందరు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని, మనస్పూర్తిగా ప్రభువుని ప్రార్థించడం జరిగిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్ నాగిరెడ్డి, గద్వాలటౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్య దర్శి సాయి శ్యామ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడుధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, శ్రీరాములు, చిన్నయ్య, రాజు, పాస్టర్లు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



క్రిస్మస్ కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

▸▸ విద్య, వైద్యం, ఉపాధి రంగాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ కృషి

▸▸ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, డిసెంబర్24, ప్రభాతవార్త:** గ్రామీణ, పట్టణ ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి భవన్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ వాణి-ఐక్యత భరోసా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన యువతీ, యువకులు 500 మందికి పైగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు ఐక్యమత్యంగా ముందుకు సాగాల్సిన అవశ్యకత ఎంతైన ఉంటుందన్నారు. యువతీ, యువకులు ప్రభుత్వాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు కృషి చేయాల్సిన అవశ్యకత ఎంతైన ఉందన్నారు. రానున్న రోజుల్లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు చేపడుతామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల యువతీ, యువకులు ఎంతో మంది ఉన్నారని, వారికి సరైన విధంగా మార్కెట్‌ను అనుసందానం చేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి విచ్చేసిన యువతీ యువకులతో ఆయన ముఖాముచ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు యువతీ యువకులు గ్రామీణ ప్రాంతాల్లో వారు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను రాఘవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వాటికి స్పందించిన రాఘవేందర్‌రెడ్డి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి రానున్న రోజుల్లో కల్వకుర్తి, ఆమనగల్లు కేంద్రంగా యువకుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు శిక్షణ కేంద్రాలను అలాగే స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించేందుకు ఐక్యత ఫౌండేషన్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వంగ ప్రసాద్‌రెడ్డి,టీపీఆర్‌సీ మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి సిద్ధార్థ, శ్రీశైలం, రమేష్‌నాయక్, చంద్రశేఖర్, యూసుఫ్, షఫీ, నిజామొద్దిన్, జగన్ తదితరులు ఉన్నారు.



నిరుద్యోగ వాణి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## వినియోగదారుడు మోసపోకుండా ఉండాలంటే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

### -నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ మోతీలాల్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,డిసెంబర్ 24, ప్రభాతవార్త:** వినియోగదారుడు మోసపోకుండా ఉండాలంటే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ సూచించారు. డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం స్థానిక డీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినియోగదారుల దినోత్సవ అవగాహన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ మోతిలాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పుట్టిన ప్రతి మానవుడు తన నిత్య జీవితంలో జీవించడానికి ఏదో వస్తువులు కొంటూనే ఉంటారు కాబట్టి ప్రతి వ్యక్తి వినియోగదారుడే అన్నారు. సమాజంలో ప్రశ్నించే వారు లేకపోవడం, మనకెందుకులే అని అనుకున్నంత కాలం మోసం చేసే వాళ్లుమోసం చేస్తూనే ఉంటారని,అందుకే ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలనిప్రజలను సూచించారు. వస్తువులు కొను గోలు చేసే సమయంలో గరిష్ట ధరతో పాటు వస్తువు తయారు అయిన తేదీ,ముగింపు తేదీ,ఐఎస్ఐ లాంటి మార్కులు చూసు కొని నాణ్యమైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. వినియోగదారుడికి అన్యాయం జరిగితే ఎక్కడికక్కడే ప్రశ్నిస్తేనే మో సాలు తగ్గుతాయన్నారు. మోసపోయిన వినియోగదారులు న్యా యం పొందేందుకు రాష్ట్రంలో వినియోగదారుల ఫోరం ఉంటుం దని, ఇది ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చునని, లేదా జాతీయ స్థాయిలో అయితే మినిస్ట్రీ ఫర్ డిపార్ట్ మెంట్ ఆఫ్ కంజుమర్ ఎఫైర్స్ అనే ప్రభుత్వ విభాగం ఉంటుందన్నారు.లేదా టోల్‌ఫ్రీ నెంబరు 1800114000 నెంబరుకు ఫోన్ చేసితమ ఫిర్యాదును నమోదు చేయించి న్యాయం పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో మినిస్ట్రీ ఫర్ డిపార్ట్మెంట్ ఆఫ్ కంజుమర్ ఎఫైర్స్ ప్రతినిధి అవినాష్, జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్ బాబు, పీడీడీఆర్‌డీఏ నర్సింగ్‌రావు,రేషన్ షాపు డీలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోతిలాల్

## నేరస్తులకు శిక్ష పడటంలో కోర్టు డ్యూటీ పోలీసు అధికారుల పాత్ర కీలకం

**నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్థులకు కలిగించాలి: జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు**

**మహబూబ్‌నగర్ బ్యూరో (నారాయణపేట), డిసెంబరు 24 ప్రభాతవార్త:** కోర్టులో చార్జిషీట్ వేసిన ప్రతి కంటెస్టెడ్ కేసులో శిక్షల శాతం పెంచేందుకు కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులు, పై అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయం కలగాలని, ఆయా కేసులలో శిక్షల శాతం పెరగడం ద్వారా పోలీస్ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని, అలాగే ర్వ, మాగనూరు, మరికల్, కృష్ణ పోలీస్ స్టేషన్లలో ఒకేసారి నాలుగు కన్విక్షన్లు వచ్చినందుకు కోర్టు డ్యూటీ అధికారులను అభినందించి రివార్డు కొరకు ప్రపోజల్స్ పంపించాలని ఎస్పీ సూచించారు. కేసులు నమోదు కోర్టులలో చార్జిషీట్ అయిన కేసులలో శిక్షల శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ కోర్టు డ్యూటీ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్తులను కట్టడి చేయాలంటే పకడ్బందీ దర్యాప్తు నిర్వహించి సరైన సాక్ష్యాధారాలు అయినటువంటి సాక్షుల వాంగ్మూలాలు, లేదా సాంకేతిక, వైద్య ఆధారాలను సేకరించి వాటిని సరైన పద్ధతిలో కోర్టుకు సమర్పించడం ద్వారా నేరస్తులకు కోర్టులో శిక్ష విధించడం జరుగుతుందని తద్వారా నేరస్తుల్లో నేరాలకు పాల్పడాలంటేనే భయం కలిగే పరిస్థితి రావాలని,రానున్న రోజుల్లో నేరస్తుల నేరాల నిరూపణ శాతాన్ని పెంపొందించాలని ముఖ్యంగా నేరస్తులకు శిక్షపడటం ద్వారా బాధితులకు పోలీస్ వ్యవస్థపై మరింత నమ్మకం పెరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. నేరానికి పాల్పడిన నేరస్తుడికి కనీసం ఆరునెలల నుండి ఒక సంవత్సరంలోపైనా శిక్షపడటం ద్వారా నేరస్తులపై తీవ్ర ప్రభావం పడుతుందని,అందరుసంబంధిత నేరం గురించి మర్చిపోక ముందే నేరస్తుడికి శిక్ష విధించడం ద్వారా నేరస్తులు నేరాలు చేయాలంటే భయపడతారని అన్నారు. అందుకు కోర్టు డ్యూటీ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కాంటెస్టెడ్ కేసులలో నిందితులు బాధితులను భయపెట్టడం, ప్రలోభాలకు, వత్తిడికి, ఇబ్బందులకు గురి చేయడం వంటివి జరిగే అవకాశం ఉంటుందని అందుకు కోర్టు డ్యూటీ అధికారులు బాధితులతో మాట్లాడాలని, అలాంటి పరిస్థితి ఉంటే వెంటనే ఎస్‌హెచ్ఓలకు గానిపై అధికారులకు గాని తెలియజేయాలని సూచించారు. సాక్షుల వివరాలు నిందితులకు షేర్‌చేయకుండా జాగ్రత్త పడాలని, ఏదైనా కేసు ట్రయల్స్‌కు వచ్చినప్పుడు సాక్షులకు పార్ట్ 2 స్టేట్మెంట్ చదివి వినిపించాలని సూచించారు. ఏదైనా కేసు నమోదు అయినప్పుడు ఇన్వెస్టిగేషన్ అధికారులు పార్ట్ 2 స్టేట్మెంట్ వ్రాసే క్రమంలో మ్యాటర్ సాగదీయకుండా కావాల్సిన పాయింట్స్ వచ్చే విధంగా సాక్షుల మాండలిక భాషలోనే వ్రాసేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేసు నమోదు అయిన మరుసటి రోజే సీజర్ ప్రాపర్టీని కోర్టులో ప్రొడ్యూస్ చేసేటట్లు చూసుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరు ప్రాపర్టీ రిజిస్టర్‌ను మెయింటైన్ చేయాలని ఆదేశించారు. కోర్టు కేసు విచారణలో నిందితులు హాజరైన వివరాలు నమోదు చేయాలని కేసులలో సాక్షులను ప్రవేశపెట్టేటప్పుడు వారికి పూర్తిగా వివరించాలని,ఎప్పటికప్పుడు సిసి నంబర్లను పొందేటట్లు చూసుకోవాలని, సాక్షులు, ముద్దాయిలు కోర్టుకు హాజరయ్యేలా చూసుకోవాలని కోర్టుడ్యూటీ అధికారులకు సూచించారు. కాంటెస్టెడ్ కేసుల ప్రతి దశను ఎప్పటికప్పుడు ఎస్సైలకు,ఇన్స్‌పెక్టర్‌లకు తెలియజేయాలని, కోర్టు డ్యూటీ అధికారులు,లైసెన్సింగ్ అధికారులు, ఎస్‌హెచ్ఓలు సమిష్టిగా పనిశిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఆర్ఐకృష్ణయ్య, ఐటికోర్ టీమ్ శ్రీనివాసులు, ఆంజనేయులు, డిసిఆర్‌బి నవనీత, హూమెన్ పిసి,అన్ని పోలీస్ స్టేషన్‌ల కోర్టుడ్యూటీ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ వెంకటేశ్వర్లు

## రెండుపడకల దరఖాస్తుల పరిశీలనకు పన్నెండు టీంలు ఏర్పాటు

**గద్వాల టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** గద్వాల కలెక్టరేట్ జిల్లా గద్వాల నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలో రెండు పడకల గదులకోసం 3916 దరఖాస్తులు వచ్చాయని, వాటిని ఇంటింటికి వెళ్లి దరఖాస్తుల పరిశీలన జరపాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో సమావేశ హాలులో మున్సిపల్ అధికారులు, గద్వాల తహసిల్దార్, ఆర్ఐలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాటాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 37 వార్డులకు సంబంధించి దాదాపు 3916 దరఖాస్తులను స్వీకరించామని, వాటిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఇంటింటికి వెళ్లి విచారించడానికి 12 మంది టీంలను ఏర్పాటు చేశామని, ఈటీంలు మంగళవారం నుండి దరఖాస్తులను ఇంటింటికి వెళ్లి పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ 12 మంది టీంల దరఖాస్తులను పరిశీలించే విధానాన్ని అవగాహన కల్పించారు. ఈ విచారణ మంగళవారం నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రారంభమైన వారం రోజుల లోపల విచారణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ ఇంఛార్జి కమిషనర్ వెంకట్‌రెడ్డి, గద్వాల తహసిల్దార్ వెంకటేశ్వర్లు టీంలకు సంబంధించిన ఆర్ఐలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

## కక్షపూరితంగా వ్యక్తిపై దాడి

**ధరూర్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** మండలంలోని కోతులగిద్ద గ్రామానికి చెందిన గోవిందును మార్లబీడు గ్రామానికి చెందిన శేఖర్‌రెడ్డి అనేవ్యక్తి కక్షపూరితంగా దారుణంగా దాడిచేశారు. శేఖర్‌రెడ్డి దారుణంగా దాడిచేయడం ఇది రెండవ ఘటన అని బాధితుడు గోవిందు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనపై టీచర్ శేఖర్‌రెడ్డిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధరూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు గోవిందు తెలిపారు.

## వృద్ధురాలు అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**రాజాపూర్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** మండలంలోని పల్లుగుట్ట తండా గ్రామ పంచాయతీలోని శీత్య తండాకు చెందిన నున్సవత్ చాప్లి (90) అనే వృద్ధురాలు అనారోగ్యంగా మృతి చెందింది. వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభమన్యురెడ్డి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి రఘునందన్, సర్పంచ్ కవిత,రాంగోపాల్, ఉపసర్పంచ్ శంకర్‌నాయక్, భీమ్లా, దేవ్య, లక్ష్మణ్,రాము,రమేష్, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

**వనపర్తి టౌన్,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** అనూస్ పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం జరుపుకున్నారు. పాఠశాల కరెస్పండెంట్ అరుణావెంగల్ రెడ్డి ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని కులమతాలకు అతీతంగాఈ పండుగనుజరుపు కోవాలని ఏసుక్రీస్తు భూలోకాన్ని సుఖంగా ఉంచాలనే తలంతో వచ్చారని, ధాన, ధర్మాలు చేయాలని తెలియజేశారు.మనభారతదేశం అన్నిమతాలను,అన్ని కులాలను సమానంగాచూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ వెంగల్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ అనుజ్ఞారెడ్డి, అకాడమిక్అడ్వైజర్‌స్వాతి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇరుముడితో శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**కొత్తకోట,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** మండల పూజకు ఇరుముడితో శబరిమాల యాత్రకు శనివారం బయలుదేరారు. పట్టణంలోని అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో మండల దీక్ష పూర్తి చేసుకొని అయ్యప్ప స్వాములు గోపాల గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకున్నారు. సుమారుగా 20మంది స్వాములు ఇరుముడి కట్టుకున్నారు. అంతకుముందు అయ్యప్ప స్వాములు అభిషేకాలు, పడి పూజ నిర్వహించి అయ్యప్ప స్వాములను బాజాభజంత్రీలతో ఊరేగింపు నిర్వహించి శబరిమల యాత్రకు బయలుదేరారు. ఇరుముడి కట్టుకున్న వారిని నాటరాజు, అనిల్ కుమార్, భీమా కిశోర్, సాయితేజ, దివాకర్,నాగరాజు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక, మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్, సేవా సమితి అధ్యక్షులు నాగరాజు, లింగేశ్వర్, గంగాధర్, వేముల సుధాకర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, సత్యం సాగర్ తదితరులు పాల్గొన్నారు.



శబరిమలకు బయలు దేరిన అయ్యప్ప స్వాములు